RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 103 శనివారం, ఫిబ్రవరి 08 2025 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



- పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
- ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్

## మంత్రివర్గ విస్తరణ అంతా

# అధిష్టానం అభీష్టమే...

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7:** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ

వివరాలు 2లో

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు




- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఎసిబి
- ఎసిబి రాకను అడ్డుకున్న ఆప్ నేతలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7:** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు దిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన

వివరాలు 2లో

## ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో

# రెండో స్థానంలో భారత్

☛బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7:** ప్రపంచంలోనే బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. బొగ్గు నిల్వల్లో ప్రపంచంలోనే 5వ స్థానంలో భారత్ ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బొగ్గు వినియోగదారుగా భారతదేశం నిలిచిందని అన్నారు. కేంద్ర బొగ్గు శాఖ పురోగతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక



అంశాలను వివరించారు. 2047 వికసిత భారతఖ లక్ష్యాల్లో బొగ్గు రంగం చాలా కీలక పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉండగా, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని గెవరా మన దేశంలోనే ఉందని స్పష్టం చేశారు. కోలిండియా బొగ్గు మంత్రిత్వ శాఖ చాలా కీలకమైన విభాగమని తెలిపారు. ఈ ఏడాది కోలిండియా స్వర్ణజయంతి ఉత్సవాలు జరుపుకుంటోందని తెలిపారు. కోలిండియా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని అన్నారు. పవర్, స్టీల్, సిమెంట్, అల్యూమినియం, ఫెర్టిలైజర్,

వివరాలు 2లో

## నమ్మి ఓటేస్తే నట్టేట

# ముంచిన రేవంత్

☛దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు☛పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు☛తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం☛విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 7:** నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు..

వివరాలు 2లో



## డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు

# అవకాశాలు

☛ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి7:** తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తున్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఓటర్లలో జాబితాలో

# అవకతవకలు

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



**/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం

వివరాలు 2లో


## మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

- ఏర్పాటు పూర్తి చేస్తున్న అధికారులు



**/హైదరాబాద్,ఫిబ్రవరి 7:** మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. 19 నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక,

వివరాలు 2లో



## పోలీసు విచారణకు

# హాజరైన వర్మ

**అమరావతి,ఫిబ్రవరి 7:** వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం వర్మపై ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 10న వర్మపై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి పలుమార్లు నోటీసులు పంపారు. అయితే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఈనెల 7న విచారణకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు.

వివరాలు 2లో



## మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకు ధరఖాస్తులకు అవకాశం

**హైదరాబాద్,ఫిబ్రవరి 7:** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు(ఆహార భద్రత కార్డులు) కావాల్సిన వారు మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తులు చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఇప్పటికే రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు తమ రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, అక్షర దోషాలు వంటి వాటిని సరిచేసుకునే సదుపాయాన్ని కూడా పొందవచ్చని పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన పేదలు ఎప్పుడైనా మీ సేవా కేంద్రాల ద్వారా తమవద్ద ఉన్న పత్రాలతో ధరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

## లగచర్లలో మళ్లీ ఉద్రిక్తత

**దుద్యాల,ఫిబ్రవరి7:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే నిర్వహించారు. లగ చర్లలో 200 మంది పోలీసులతో బందోబస్తుతో భూసర్వే చేప ట్టారు. భూసర్వే చేయొద్దని రోటీబాండ తండాలో గ్రామస్థులు, స్థానికులు నిరసన తెలిపారు. నవంబర్ 11న లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణపై రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై అక్కడి రైతులు, ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

## పిసిసి కార్యవర్గంపై అధిష్టానం కసరత్తు

**- నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లు ఉండే ఛాన్స్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అద్లూరి లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం. ఎస్టీలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా కమ్యూనిటీకి కేటాయించే చాన్స్ ఉంది. బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## కొత్త ఐటి బిల్లుకు క్యాబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, 7:** కేంద్ర మంత్రివర్గం ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను (ఐటి) చట్టం స్థానంలో కొత్త ఐటి బిల్లును ఆమోదించిందని అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. ప్రత్యక్ష పన్ను అవగాహనను కొత్త బిల్లు సులభతరం చేస్తుంది. కొత్త పన్ను భారాన్ని దేనినీ ఇది మోపదు. దీనిలో నిబంధనలు, వివరణలు, లేదా సుదీర్ఘ వాక్యాలు ఉండవు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్ష తన సమావేశమైన

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో రెండో స్థానంలో భారత్

(మొదటి పేజీ తరువాయి)

భారీ పరిశ్రమలు వంటి రంగాల్లో బొగ్గు కీలకమైన అంశమని తెలిపారు. **బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి...** భారతదేశంలో బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రానున్న దశాబ్దాల్లోనూ బొగ్గు ఒక కీలకమైన ఇంధనంగా ప్రత్యేక తను సంతరించుకుంటుందని వివరిం చారు. విద్యుత్ ఉత్పత్తి చేసే బొగ్గును నల్ల బంగారమని, కుకింగ్ కోల్‌ను బ్లాక్ డైమండ్ అని పిలుస్తారని తెలిపారు. దేశంలో వివిధ రంగాలకు బొగ్గు అత్యంత అవసరమైన ఇంధనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో 2014లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో సంస్కరణలు వచ్చాయని తెలిపారు. బొగ్గు రంగంలోనూ మౌలికమార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు తెలిపారు.కోల్ బ్లాక్స్ వేలం విషయంలో పారదర్శకంగా వ్యవహరించామని అన్నారు. ఇప్పటివరకు 10 విడతల పాటు పారదర్శక వేలం పూర్తయి 184 బ్లాక్స్ వేల నిర్వహించినట్లు పేర్కొన్నారు. కమర్షియల్ కోల్ మైనింగ్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. భారత బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవసరం మేరకు నిర్ణయాలు తీసుకుని పారదర్శకంగా వాటిని అమలు చేయడం వల్లే ఉత్పత్తి పెరిగిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2023-.24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని చెబుతూ 2014లో ఇది కేవలం 609 కోట్ల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. బొగ్గు రంగంలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యం పెరిగిన తర్వాత మరింత పోటీ పెరిగిందని స్పష్టం చేశారు.

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్‌ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్‌ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివా లయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదె లాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా



**/హైదరాబాద్,ఫిబ్రవరి7:** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహ నాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్‌ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లె యినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్ర మించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## ప్రధాని మోడీతో అక్కినేని ఫ్యామిలీ..



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ప్రధాని నరేంద్ర మోడీని అక్కినేని ఫ్యామిలీ మర్యాదపూర్వకంగా కలిసింది. శుక్రవారం పార్లమెంట్‌లో కింగ్ నాగార్జున దంపతులు, నాగ చైతన్య దంపతులతోపాటు అక్కినేని కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రధానిని కలిశారు. ఈ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్రను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుతం మోడీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ప్రధాని మోడీ.. ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. ఈ నెల 10 నుంచి 12 వరకు ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి మోడీ అధ్యక్షత వహించనున్నట్లు చెప్పారు.కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని..అనంతరం, అక్కడి నుంచి అమెరికా పర్యటనకు ప్రధాని వెళ్లనున్నట్లు తెలిపారు, ఈ నెల 12, 13 తేదీల్లో అమెరికా పర్యటిస్తారని.. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ కానున్నారని వెల్లడించారు. రెండవ సారి అమెరికా ప్రెసిడెంట్ గా ఇటీవలవ బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అమెరికా పర్యటనకు ప్రధాని మోడీని ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోద య్యార న్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.


## మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు,

# జిలకర కు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ లో బాధ్యతలు కల్పించండి

### కువైట్ లో తెలుగు ప్రజలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి వేడుకోలు కువైట్ లో జిలకర మురళి రాయల్ సేవలు భేష్ తెలుగు ప్రజలు అభినందనలు వెల్లువ.





**మనప్రజాప్రతినిధి//కువైట్ :** గల్ఫ్ దేశమైన కువైట్ లో తెలుగు వాడికి ఏ కష్ట మొచ్చిన మొట్ట మొదటి గా భారతీయ రాయబారి కార్యాలయం కన్నా మొట్ట మొదటిగా గుర్తుచ్చే పేరు జిలకర మురళి రాయల్ అతనేదో పెద్ద పారిశ్రామిక వేత్త కాదు అంత కన్న పెద్ద కోటీశ్వరుడు కాదు. కాక పోతే తెలుగు వాడికి ఒక కష్టమొచ్చేంది అని ఒక ఫోన్ కాల్ చేస్తే నేనున్న అని అవ్యక్తి పక్కన అండగా నిలబడి భరోసా ఇచ్చి ఆపనిని అటు కువైట్ ప్రభుత్వం ఇటు మన భారత ప్రభుత్వం అధికారులు ద్వారా ను ఒకటుకి పది సార్లు ఒప్పించి మెప్పించి పూర్తి చేపించి ఆ ఎదుటి వ్యక్తి కండ్లల్లో ఆనందాలు నిపింతవరకు పట్టు వదలని విక్రమార్కుడు ఎవరో కాదు కువైట్ దేశం లో ఉండే మన తెలుగు తేజం జిలకర మురళి రాయల్. అయన సొంత గ్రామం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పెనగలూరు గ్రామానికి చెందిన జిలకర మురళి రాయల్ బ్రతుకు దెరువు కోసం గత ఇరవై సంవత్సరాలు పై చిలుకు నుండి కువైట్ దేశానికీ వెళ్లి అక్కడ ఓ కంపిని స్థాపించి వ్యాపార రంగం లో తన జీవన భృతిని రాని స్తూ కువైట్ దేశం లో అక్కడ ఉన్న పరిస్థితి దృష్టి అక్కడ మన వారు పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయిన జిలకర మురళి రాయల్ 2012 సంవత్సరం నుండి నేటి తెలుగు వారికీ అత్యుత్తమ సేవలందిస్తూ కువైట్ లోని తెలుగువారి ఆశీస్సులు అభినందనలు పొందుతూ బళ భేష్ మురళి రాయల్ అని అనిపించు కొంటున్నారు. కువైట్ లో ఎంతో మంది తెలుగు వారు మృత్యువాత పడి మరణిస్తే వారికీ కువైట్ ప్రభుత్వం ద్వారా జరగవలసిన పనులన్నీ చక చక పూర్తి చేపించి వారి కువైటి లతో అన్యోన్యంగా మాట్లాడి వారికీ రావలసిన జీతబత్యాలు ఇపించి మృత దేహాన్ని ఇండియా పంపించి ఆ కుటుంబాలకి చివరి చూపు చూపించిన ఘనత మన మురళి రాయల్. కొన్ని క్లిష్ట మైన మృతి చెందిన కేసులు విషయం లో మన భారతీయ రాయబారి కార్యాలయం అధికారులు ప్రతేక చొరవ తీసుకొని వారితో అన్నివిధాలా మాట్లాడి మృతుని కుటుంబాలకి కొండంత అండ గా నిలిచిన వ్యక్తి మన జిలకర మురళి రాయల్. అంతేకాకుండా కువైట్ దేశం లో వేలాది మందికి హాస్పిటల్ లలో అనారోగ్యం తోను, మరియు పక్ష పాతం తో నా అన్న వాళ్ళు లేక ఇబ్బంది పడుతూ ఎన్నో నెలలుగా కుటుంబ సభ్యుల ఎదురు చూపు నోచుకోని వారికీ అండగా నిలబడి వారికీ కువైట్ ప్రభుత్వం పేపర్ పనులన్నీ పూర్తి చేపించి మన ఎంబసి సహాయం తో వారికి పేపర్ పనులు తో పాటు ఉచ్చితం వారికీ విమాన టికిట్ ఏర్పాటు చేపించి వారిని తానే స్వయంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ గాని మద్రాస్ ఎయిర్ పోర్ట్ గాని తీసుకువెళ్లి వారి కుటుంబ సభ్యులు కు అప్పచెప్పి తిరిగి కువైట్ కి చేరుకొంటున్న ఘనత మురళి రాయల్ గారిది. ఇకపోతే బ్రతుకుదెరువు కు కువైట్ దేశానికీ వచ్చి కువైట్ వారు కొంతమంది మాత్రమే వారు పెటే ఇబ్బందిలకు తట్టుకోలేక పనిచేయలేక బాష రాక ఆ ఇండ్లలో నుండి బయటికి పారిపోయి వచ్చిన వేలాది మంది మన తెలుగింటి ఆడబిడ్డలకు అన్న తమ్ముళ్లకు అండగా నిలబడి వారిని మన ఎంబసి సహాయం తో అన్ని విధాలుగా సహకరించి ఇండియా కు పంపించి వారి స్వగ్రామాలకు చేర్పించి వారి కుటుంబ సభ్యులు కండ్లలో అనందం నింపిన వ్యక్తి మన జిలకర మురళి రాయల్.ఇకపోతే ఒకటి అది ఇకొక్కటి ఇది అని కాదు కువైట్ దేశం తెలుగు వాడికి ఏ అవసరం వచ్చిన మురళి రాయల్ ను సంప్రదిస్తే నా పని జరుగుతాది నేను క్షే మంగా ఇండియా కు వెళ్లుచు అనే ఒక నమ్మకాన్ని తెలుగు వారి గుండెల్లో గూడు కట్టుకున్నాడు జిలకర మురళి రాయల్ గారు.నమ్మకానికి మారుపేరు గా నిలిచిన మురళి రాయల్ గురించి మన న్యూస్ ప్రతినిధి అనేక మంది తెలుగు వారిని చరవాణి ద్వారా మాట్లాడి వివరణ కోరగా జిలకర మురళి రాయల్ ఒక నమ్మకం ఒక బ్రాండ్ మాకు ఒక ధైర్యం ఒక్క ఫోన్ చేస్తే చాలు మా పని అయంత వరకు పట్టువదలని విక్రమార్కుడు మురళి రాయల్ అని కొనియాడుతున్నారు. ఇంకొంతమంది అయితే సార్ కువైట్ లో తెలుగు వారి తరుపున ఏదైనా ఎన్నికలు జరిపితే పోటీ ఎవరు లేరు సార్ పోటీ వచ్చిన ఆయన మందర డిపాజిట్లు రావు సార్ పోటీకి వచ్చేవారు మాటలు చెప్పే వారే కానీ మాకు కష్టమొస్తే అండగా నిలబడే వారు లేరు సార్ అని మరికొందరు అంటున్నారు అంటే వారి గుండెల్లో మురళి రాయల్ స్థానం ఏంటో మనం అర్థం చేస్తుంకోవలసిందే.ఇలాంటి వ్యక్తకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమ్మకంగా చేపట్టిన ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ లో కువైట్ శ్యాక బాధ్యతలు కల్పించి ప్రభుత్వం సహకారం అందిస్తే కువైట్ లో ని తెలుగు వారిని కంటికి కనురెప్పలాగా కాపాడు కొంటాడని ఎప్పటికప్పుడు మాలో చైతన్యాన్ని నింపి మాకు అండగా ఉంటాడని తెలుగు ప్రజలు తమ ప్రేమ ను వెళ్ళబుచ్చుకొంటున్నారు.మరో విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో జిలకర మురళి రాయల్ ప్రముఖ రాజకీయ నాయకులు అందరికి తలలో నాలికి లాంటివాడు అని అనుకోవడం లో ఏ లాంటి అతి శ్రయోక్తి లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రముఖ కూటమి రాజకీయ నాయకులు అందరికి తెలిసిన వాడే ఇతను చేసే సేవలను తెలుగు ప్రజలు మురళి రాయల్ ను కొనియాడుతున్న విధానాన్ని చూసి కొంతమంది కువైట్ లో ఉండే కూటమి నాయకులు పై రాష్ట్ర ముఖ్య మంత్రి గారికి ఉప ముఖ్యమంత్రి గారికి మరియు ఆంధ్రప్రదేశ్ ఎన్ ఆర్ ఐ శ్యాక నాయకులు కు చేరనీయకుండా గత ఐదు సంవత్సరాలనుండి గమ్మున ఉన్న కొంతమంది కూటమి నాయకులు ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడ గానే ఒక కోటరిగా ఏర్పడి ఇది మీకు ఇది నాకు అన్న కోణంలో వారికీ వారే పదవులు పందరం ఏర్పాటు చేసుకొంటూ ప్రజలకు సేవలాందిస్తున్న మురళి రాయల్ లాంటి వారికీ పదవులు వస్తే మా లాంటి వారి బండారం మొత్తం పై రాష్ట్ర నాయకులు లో బయట పడుతుంది అన్న భయంతో ప్రజలకు ఉపయోగం పడే సేవకుడి విధానాలను బయటకు రానివ్వకుండా బురద చల్లే ప్రయత్నం చేస్తూన్నారు.వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి గారు ఉపముఖ్యమంత్రి గారు రాష్ట్ర NRI శ్యాక వారు కువైట్ లోని తెలుగు ప్రజల నాడి తెలుసుకొని జిలకర మురళి రాయల్ లాంటి తెలుగు ఆణిముత్యానికి కువైట్ కి ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ బాధ్యతలు కల్పించి కువైట్ లోని తెలుగు ప్రజలను ఆదుకొని ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ముందుకు తీసుకెళ్తారని కువైట్ లోని తెలుగు ప్రజలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని చేతులు జోడించి వేడుకొంటున్నారు.

# పేదల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం: సిపిఎం నేత శీలం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 07.** కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సిపిఐ (ఎం) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తాళ్ల మడ గ్రామ సెంటర్లో రాస్తారోకో చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదల వలస నివారణ కొరకు వచ్చినటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే ఉందన్నారు, ఇంకా అదనంగా పెంచలేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా పేదలు పెరుగుతున్నారని అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదల గాని, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్ లో ఎటువంటి ప్రతి పాదనలు లేవు అన్నారు. సిపిఎం పార్టీజిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, మోరంపూడి పాండురంగారావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కూడా ప్రభుత్వ హామీలకు అనుగుణంగా ఆరు గ్యారెంటీల అమలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు తగిన విధంగా కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికి పోగు సర్వేశ్వరరావు, బాల బుచ్చయ్య, వేపులపాటి కుమారస్వామి, అయినంపూడి సనందన్ రావు, ఎలగం కృష్ణ, బండి వేలాద్రి, ఓబిళ్ళనేని రామారావు, చావా రమేష్, బొప్పన వెంకటేశ్వరరావు, విశ్వనాథం, రాములు, పున్నమయ్య, జగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 7 :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య చేగుంట మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలుసుకొని, మరి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని, జీవో 317 సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని, అన్ని పాఠశాల ఒకే పని వేళలు ఉండాలని, పెండింగ్ డిఏ జిపిఎఫ్ లోనులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులం దరికీ కార్పొరేట్ హాస్పటల్లో హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్సు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, దుబ్బాక నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్, తూప్రాన్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, నర్సింగ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాకేష్, తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ కృష్ణమూర్తి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటుంది

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా మాట్లా డుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని తద్వారా వ్యవస్థ అంతా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రొమ్ము, గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ పై నిర్వహించిన హెల్త్ క్యాంపుకు అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ క్యాంపుకు హాజరైన అదనపు కలెక్టర్లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ స్వామి పుష్ప గుచ్చలు అందించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్ మెంట్ వారు మెడికల్ క్యాంపు ఉచితంగా వైద్య చికిత్సలు, పరీక్షలు అందించడం ఎంతో హార్ష నీయమని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని అవసరమైన పరిక్షలు అన్ని చేయించుకోవాలని సూచించారు. మహిళ ఉద్యోగులు ఇంటి పనులు, కార్యాలయ విధులలో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారని, ముఖ్యంగా వారి కోసం ఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగ కరమన్నారు. మహిళ ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టితో రొమ్ము, గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో ఖరీదుతో కూడు కున్నవైనప్పటికి వైద్య శాఖ వారు మహిళ ఉద్యోగులకు ఈ పరీక్షలు ఉచితంగా నిర్వ హించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ క్యాంపును కలెక్ట రేట్ సిబ్బంది అందరు వినియోగిం చకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని సూచించారు. మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో సిబ్బంది అధికారు లు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు రక్త పరీక్షలు, బిపి పరీక్షలు చేయించు కున్నారు.అనంతరం జిల్లా వైద్య శాఖాధికారి రఘునాథస్వామి మాట్లాడుతూ ఈ ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, డెర్మాటలజీ, డెంటల్, రేడియాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, స్వతవ క్యాన్సర్ కేర్ వారి భాగ స్వామ్యంతో నిర్వహించడం జరిగిం దన్నారు.ఈ వైద్య శిబిరంలో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా, 448రక్త నమునాలు తీసుకున్నామన్నారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓంల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ మెడికల్ క్యాంపులో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొప్పన సత్యనారాయణ 14వ వర్ధంతి



**సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లో శుక్రవారం తాళ్లమడ గ్రామం లో సిపిఐ(ఎం) బొప్పన సత్యనారాయణ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. బొప్పన సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వర్ధంతి సభ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, మోరం పూడి పాండురంగారావులు మాట్లాడుతూ బొప్పన సత్యనారాయణ జీవిత పర్యాంతం రైతులకు, కార్మికుల, కష్టజీవుల సమస్యలపై పోరాటాలలో పాల్గొన్నారని అన్నారు, పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తను నమ్మిన సిద్ధాంతం కోసం, సొంత ప్రయోజనాలు సైతం పక్కనపెట్టి తాళ్ళమడ గ్రామంలో పార్టీ నూతన శ్రేణులకు వెళ్లేందుకు చివరి కంటా పని చేశారని కొనియాడారు, వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కోసంపాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి కొలిక పోగు సర్వేశ్వరరావు, వేపులపాటి కుమారస్వామి, ఎలగం కృష్ణ, అయినంపూడి సనంధన్ రావు, ఓ బిల్లనేని రామారావు , పున్నమయ్య, జగపతిరావు, బొప్పన వెంకటేశ్వరరావు, బాల నరసమ్మ,లక్ష్మి, రమాదేవి, ఏపూరి తిరుమలరావు, నున్న జగన్ మోహన్ రావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మద్దతు

### తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్



**సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ టీచర్స్ నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటి చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మద్దతు ఇస్తున్న ట్లు గా తెలంగాణా గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్- 475 రాష్ట్ర కౌన్సిలర్ పి.సత్యనారాయణ ప్రకటిం చారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణకు నిజాయితీగా పాటుపడుతూ, టీచర్స్ సమస్యలపై శాసన మండలిలో గొంతెత్తి మాట్లాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉద్యమ నాయకుడిని గెలిపించాలిని తెలంగాణా గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ పి. సత్యనారాయణ తెలియజేసారు.

# పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ కాంగ్రెస్పై చేసిన ఆరోపణలు అర్ధరహితం: ఎస్ ఐ ఆర్ జి ఎఫ్ నేత చీళ్ళ



**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 7.** కాంగ్రెస్ పార్టీకి కుటుంబమే ఫస్ట్ కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ నిరాధార ఆరోపణలు చేయడాన్ని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ల నాగేశ్వరరావు, పసల ఏడుకొండలు ఒక ప్రకటనలో ఖండించారు .కాంగ్రెస్ కు కుటుంబమే ఫస్ట్ అంటే దేశ ప్రజలంతా ఒక కుటుంబం అని వారి అభివృద్ధి సంక్షేమం రక్షణలే మొదటి ప్రామాణికమని బుజ్జగింపు రాజకీయాలు అంటే అభివృద్ధి సంక్షేమాన్ని వ్యతిరేకించే వైరు పక్షాల్ని బుజ్జగించి పాలనలో భాగస్వామ్యం చేయమని వారు గొప్ప అర్థాన్ని చెప్పారు అయినా మోడీ కాంగ్రెస్ మీద ఆరోపణలు చేయాలంటే ఎన్నో వేదికలు ఉన్నాయని పనిగట్టుకుని పార్లమెంటులో ఆరోపణలు చేస్తే ప్రజా సమస్యలు పరిష్కారానికి ఉపయోగపడే విలువైన సమయాన్ని వృధా చేయడం అవుతుందన్నారు.

# ఏర్పేడు. మండలాన్ని దావత్ గా



**మనప్రజాప్రతి నిధి//ఏర్పేడు :** తాసిల్దార్ అనుకున్నాను కానీ ప్రతి పేదవాడిని మోసం చేస్తూ ఇలాగా ప్రతి ఫైవ్ స్టార్ హోటల్ నుంచి భోజనాలు తెప్పించుకుంటూ బిర్యాని తెప్పించుకుంటూ ప్రతి ఒక్క సిబ్బందిని భయపెడుతూ నేను ఆడిందట పాడింది పాట అనుకుంటూ నడుస్తు అతి త్వరలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలంటూ దయచేసి ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వాన్ని కూడా కోరుకుంటూ ఏర్పేడు కు వచ్చిన ప్రతి ఒక్కరు కూడా ఎమ్మార్వో అనేవాళ్ళు ఇంతకు మునుపు కూడా మా ఛానల్ ఎంతో బాధపడి పెట్టడం జరిగింది దయచేసి అధికారులు స్పందించి ప్రతి ఒక్కరు కూడా బాగుండాలని ఇది సమాజం అని మర్చిపోకూడదని పేద ప్రజలందరూ కోరుకుంటున్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 07 ఫిబ్రవరి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులందరికీ చల్లా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరి పైన అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. శ్రీ అయ్యప్ప అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఈదుల రవీందర్ రెడ్డి,ఎర్రోజు గోపాల చారి, మంద చక్రధర్ రెడ్డి,రఘు,మాజీ మానకొండూర్ కాంగ్రెస్ యువజన నాయకుడు అంతగిరి వినయ్,అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆనంద్ శర్మ, బండారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన స్థానిక సంస్థల ఎన్నికల సామాగ్రి



**మన ప్రజాప్రతినిధి నాగల్ గిద్ద మండల్ ఫిబ్రవరి /7/ :** నాగల్ గిద్ద ఎంపీడీవో కార్యా లయం లో ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న ఎంపీడీవో మహేశ్వర రావు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండ లం లోని 33 గ్రామ పంచాయతీలకు చెందిన ఎన్నికల సామాగ్రి శుక్రవారం మండల కార్యాలయానికి చేరుకున్నాయి ఈ సందర్భంగా ఎంపీడీవో మహేశ్వర రావు సామాగ్రిని పరిశీలించారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

### బంధువుల పై అనుమానం వ్యక్తం చేసిన మృతుని భార్య

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** చేరియల్ మండలం ఆకునూర్ గ్రామానికి చెందిన దొండకాయల కనకయ్య, లక్ష్మి దంపతులు కూలి పని చేసుకుంటూ సిద్దిపేట పట్టణం లోని హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్నారు. ఆకునూర్ లో ఉన్న పొలం పనులనిమిత్తం గురు వారం రోజు మధ్యాన్నం అందజా మూడు గంటల సమయం లో సిద్దిపేట లోని ఇంటి నుండి టీవీఎస్ ఎక్సల్ నెంబర్ ఏపీ 09ఏజెడ్ 7907గల దానిపై బయల్దేరి వెళ్లాడని, రాత్రి 9గంటలవరకు కూడా తిరిగి ఇంటికి రాకపోవడం తో ఆయన ఫోన్ కు కాల్ చేయగా స్విచ్చాఫ్ వచ్చింది అని తెలిపింది. శుక్రవారం ఉదయం రాజీవ్ రహదారి నుండి సేలంపు మీదుగా బందారం వెళ్ళే రోడ్డులో అట్లగుట్ట దగ్గర రోడ్డు పై నా భర్త కనకయ్య చనిపోయి ఉన్నాడని గుర్తించి పరిశీలించగా మెడ చుట్టూ నల్లగా కమిలిన గాయము ఉందని, నా భర్త కనకయ్య మృతికి భూమి తగాదాలో భాగంగా జప్తినాచారం గ్రామనికి చెందిన మా ఆడబిడ్డ యాదవ్వ, ఆమె భర్త అబ్బు లింగం, అబ్బు కృష్ణమూర్తి, మర్పడగ గ్రామనికి చెందిన పిండి ఎల్లం ల పైన అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా, సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో క్లూస్ టీం ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు త్రి టౌన్ పోలీసులు తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ కెసిఆర్ కూరగాయల మార్కెట్ సమీపంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు భాస్కర్, యాదగిరి యాదవ్, సాయికృష్ణ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఈ వస్తువులతో మీ మోచేతుల నలుపు మాయం

మీ మోచేతులు నల్లగా, మురికిగా ఉన్నాయా? ఈ వస్తువులతో మీ మోచేతులు శుభ్రం చేస్తే శుభ్రంగా, మృదువుగా మారుతాయి. ఆ వస్తువు లేంటో ఇప్పుడు తెలుసుకుందాం మురికిగా ఉన్న మోచేతులు మీ అందాన్ని పాడు చేయడమే కాకుండా కొన్నిసార్లు మీ ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. మోచేతులలో మురికి, మెలనిన్ పేరుకు పోయి అవి నల్లగా మారుతాయి. కాబట్టి, మోచేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకో వడం ముఖ్యం. కొన్ని ఇంటి నివారణలు, సరైన జాగ్రత్తలతో, మీరు మీ మోచేతులను శుభ్రంగా, మృదువుగా మెరిసేలా చేసుకోవచ్చు. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**1. నిమ్మకాయ, తేనె** నిమ్మకాయ ఒక సహజ బ్లీచింగ్ ఏజెంట్. అయితే తేనె చర్మాన్ని తేమ చేస్తుంది. ఒక నిమ్మకాయను కోసి, దానికి కొన్ని చుక్కల తేనె కలపండి. దీన్ని మోచేతులపై అప్లై చేసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి 3-4 సార్లు దీన్ని పునరావృతం చేయండి.

**2. బేకింగ్ సోడా, పాలు** బేకింగ్ సోడా చనిపోయిన చర్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. పాలు సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. ఒక చెంచా బేకింగ్ సోడాతో కొద్దిగా పాలు కలిపి మందపాటి పేస్ట్ తయారు చేయండి. దీన్ని మోచేతులపై అప్లై చేసి 5 నిమిషాలు సున్నితంగా స్క్రబ్ చేయండి. తర్వాత నీటితో శుభ్రం చేసుకుని మాయిశ్చరైజర్ రాయండి. ఇలా వారానికి 2-3 సార్లు చేయండి.

**3. కొబ్బరి నూనె, చక్కెర** కొబ్బరి నూనె చర్మాన్ని తేమ చేస్తుంది. చక్కెర చనిపోయిన చర్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెలో 1 టీస్పూన్ చక్కెర కలపండి. దీన్ని మోచేతులపై 5 నిమిషాలు తేలికగా రుద్దండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుని కొబ్బరి నూనెతో తేలికగా మసాజ్ చేయండి.

## అమెరికాలో గాల్లోనే మాయమైన విమానం.. ఏమైంది?

**అమెరికా :** అమెరికాలో షాకింగ్ ఘటన జరిగింది. అమెరికాలోని అలస్కాలో గాల్లో నే ఓ విమానం మాయమైంది. విమానం అలస్కా మీదుగా ప్రయాణిస్తుండగా మిస్సింగ్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమ యంలో విమానంలో ఓ ఫైలట్ తోపాటు 9 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమా చారం. అమెరికాకు చెందిన సెస్నా 208బీ గ్రాండ్ కర్వానా విమానం ఉనల్ క్లీట్ నుంచి నోమ్ కు బయల్దేరుతుండగా ఈ ఘటన జరిగింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4 గంటల సమయంలో ఈ మిస్సింగ్ జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం విమానాన్ని వెతికే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. సెస్నా 208బీ గ్రాండ్ కర్వానా విమానం మధ్యాహ్నం 2.37 గంటలకు ఉనలక్లీట్ నుండి బయల్దేరింది. అయితే మధ్యాహ్నం 3.16 వరకు సిగ్నల్స్ అందాయి.ఆ తర్వాత సిగ్నల్స్ కట్ అయ్యాయి.దీంతో అధికారులు విమానాన్ని వెతికే పనిని ముమ్మరం చేశారు. వారం రోజుల క్రితం ఫిలదేల్ఫియా లోని ఓ షాపింగ్ మాల్ లో విమానం కూలింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో కార్లు, ఇళ్లు దగ్ధమయ్యాయి. మరో ఘటనలో విమానం, జెట్ ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో 64 మంది ప్రయాణికులు మృత్యువాత పడ్డారు.

## పోలీసులకు వర్మ ట్విస్ట్ లు-100 ప్రశ్నల మధ్యలో వెజ్ లంచ్..!

**హైదరాబాద్ :** గత వైసీపీ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న జగన్ మీద వ్యూహం పేరు తో సినిమా తీసి, దాని ప్రమోషన్ లో భాగంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై ఎక్స్ లో అనుచిత పోస్టులు పెట్టిన టాలీవుడ్ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఇవాళ పోలీసు విచారణకు హాజర య్యారు. ఒంగోలు రూరల్ ఎస్పై కార్యా లయంలో వర్మను పోలీసులు విచారి స్తున్నారు. అయితే ఈ విచారణలో వర్మ కోసం పోలీసులు మొత్తం 100 ప్రశ్నలు సిద్ధం చేశారు.

# చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి

**ప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం :**రేణిగుంట నక్కల కాలనీ వాసులకు పరిహారం అందించాలి.రేణిగుంట నక్కల కాలనీ రైల్వే ట్రాక్ లైన్ బాధితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి.రేణిగుంట నక్కల కాలనీ రైల్వే ట్రాక్ లైన్ విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న 52 మంది బాధితులకు 2013 చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని, ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వమే హౌసింగ్ ఇల్లు మంజూరు చేసి ఇండ్లు కట్టించి ఇవ్వాలని, అదేవిధంగా గిరిజన తెగకు చెందిన షికారి కులసులకు మరియు ఇతర కులస్తుల వారందరికీ కుటుంబంలో ఒక్కరికి రైల్వే రంగంలో ఉద్యోగం ఇచ్చి జీవన ఉపాధి కల్పించాలని అటువంటి చర్యలు ఉన్నత అధికారులు ప్రభుత్వం చేపట్టకుండా రేణిగుంట నక్కల కాలనీ కి చెందిన షికారులను రాత్రి 1.గంట సమయంలో అధికారులు చెప్పారని పోలీసులు దౌర్జన్యంగా



అరెస్టు చేసి గాజుల మన్యం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగిందని, అరెస్టు లను ప్రశ్నించిన గిరిజన షికారులను పై పోలీసులు చేయి చేసుకోవడం, దురుసుగా ప్రవర్తించడం పట్ల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, రేణిగుంట సిపిఎం పార్టీ సీనియర్ కామ్రేడ్ ఓ. వెంకటరమణ శుక్రవారం నాడు పత్రికల ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు హరినాథ్, సిపిఎం నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, రైల్వే ఉన్నత అధికారులు వెంటనే స్పందించి 'రైల్వే ట్రాక్ లైన్ విస్తరణ' లో ఇండ్లు కోల్పోయిన బాధితులందరికీ '2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని' లేనిపక్షంలో బాధిత నిర్వాసితులకు అండగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఉన్నత అధికారులను హెచ్చరించారు.

# పత్తిమిల్లులో ఘరానా మోసం

### నాణ్యత పేరున క్వింటాకు 5కిలోల కోత
### ఆందోళనలో రైతన్నలు పట్టించుకోని అధికారులు

**మనప్రజాప్రతినిధి//చెన్నూర్ :** పత్తి రైతుల పట్ల కొత్త మోసలకు పాల్పడుతూ రైతులను నట్టేట ముంచుతున్నారు. పత్తిలో నాణ్యత లేదని రైతులను మభ్యపెడుతూ, పత్తి మిల్లు నిర్వాహకులు క్వింటాకు 5కిలోల కోత విధిస్తున్న ఉదంతం శుక్రవారం రోజున కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలోని నవదుర్గ పత్తిమిల్లులో వెలుగు చూసింది. పత్తి వాహనం అన్లోడ్ చేసిన అనంతరం ఖాళీ వాహనాన్ని తూకం వేసే క్రమంలో కాంటాపై కోతకు సరిపడా బరువు ఏర్పాటు చేసి రైతులను దోచుకొని సొమ్ము చేసుకుం



టున్నారు. ఇదేంటని అడిగిన రైతుల వాహనాలు అన్లోడ్ చేయకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు సైతం గురి చేస్తున్నారని, ఈ విషయాన్ని అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, చేసేదేం లేక పత్తి మిల్లు నిర్వాహకుల మోసాన్ని చూస్తూ ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు, జాప్యాలు జరగకుండా చూస్తామని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు పేర్కొన్నప్పటికీ, పత్తిమిల్లు నిర్వాహకులు అంతటి మోసానికి తెర లేపినా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల అనుమానాలకు తావిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులను దోచుకోవడమే లక్ష్యంగా పత్తిమిల్లు నిర్వాహకులతో అధికారులు చేతులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు రైతులు రైతులు ఆరోపిస్తున్నారు.

# 50% రిజర్వేషన్ పట్ల సుప్రీంకోర్టు నిబంధనలు ఎత్తివేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాడు వ్యాఖ్య

**కొత్తగూడెం( మన ప్రజాప్రతిని దినపత్రిక ) :** రిజర్వేషన్ల శాతం 50 శాతానికి నించకూడదన్న సుప్రీంకోర్టు నిబంధనలు ఎత్తివేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు కోరారు శుక్రవారం నాడు ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జన గణనలో కుల గణన చేపట్టి ఏ కులం యొక్క శాతం ఎంత ఉందో లెక్క తేల్చి ఆయా కులాల వారికి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు, విద్యా వైద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో మరియు ఉద్యోగాల ప్రమోషన్లలో కూడా అదే నిష్పత్తిని కేటాయించాలని, అందుకు రిజర్వేషన్ల శాతం 50 శాతానికి మించ కూడుతున్న సుప్రీంకోర్టు నిబంధనను ఎత్తివేయాలని ఆయన కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి ఏ కులాల శాతం ఎంతో లెక్క



తేల్చిందని, ముస్లింలతో కూడిన బీసీ జనాభా 56% గా తేలిందని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయ దలచిందో స్పష్టంగా తెలపాలని బీసీలకు 56% రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేసిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన కుల గణన లో ఒకటి రెండు పొరపాట్లు జరిగితే జరిగే ఉండవచ్చని, అంత మాత్రం చేత మళ్లీ పునః సమీక్ష చేయాలని కొన్ని సంఘాలు పిలుపు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు సుమారు 100 సంవత్సరాల తర్వాత కుల గణన జరిగినప్పుడు సాంకేతిక పరంగా కొన్ని ఇబ్బందులు సహజంగానే జరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీసీ హక్కుల సాధన సమితి మహాసభలు నిర్వహించి అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో క్షేత్రస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మడుపు ఉపేంద్ర చారి ప్రధాన కార్యదర్శి చింతల రాజు ఉన్నారు.

# ఎన్నికలకు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని: పోలీస్ కమిషనర్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చిన స్థానిక పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుంటూ.శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాల్‌గా మారకుండా ముందస్తుగా పోలీస్ అధికారులు బందోబస్తుకు రూట్ మ్యాప్ సిద్ధం



చేయాలని, క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లు, బూత్‌ల వద్ద పరిస్థితులు, వనరులపై వివరాలు సేకరించాలని సూచించారు. సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేటగిరీల్లో పోలింగ్ బూత్‌లను విభజించే మేరకు బందోబస్తుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్న వారు, రౌడీ షీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఎవరెవరిపై కేసులు ఉన్నాయనే వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా సేకరించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు ప్రణాళికలు రూపొందించాని సూచించారు. అదేవిధంగా ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వారా నిందుతులకు శిక్ష పడి నిజమైన బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాదరావు , ఏసీపీ వెంకటేశ్, సాంబారాజు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్మిక నగర్ ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్మికనగర్ ప్రజలు డంపింగ్ యార్డు వల్ల ఎదుర్కొం టున్న సమస్యలను మున్సిపల్ అధికారు లు, కాలని వాసులతో కలిసి డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలలో పర్యటించిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీకాంత్ యాదవ్ దృష్టికి తీసుకు రావడంతో అక్కడికక్కడే రాంకీ అధికారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించడం తో సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు భాస్కర్, సాయికృష్ణ, కాలనీ వ్యవస్థాపకులు కన్నయ్య రాజు, కాలనీవాసులు గడ్డం శ్రీను, అంగడి బాలరాజు తో మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



